క్లుప్తంగా

రీసర్వేను పక్కాగా చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జయరాజ్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో భూముల రీ సర్వేను పక్కాగా చేయాలని, ఇందుకోసం భూములకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేసుకోవాలని జిల్లా సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డు ఆఫీసర్ జయరాజ్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయాల సర్వేయర్లతో భూముల రీసర్వేపై సమావేశం నిర్వహించారు. డివిజనల్ సర్వేయర్ రవిశంకర్ పాల్గొన్నారు.

ఈ-పేమెంట్‌తోనే ఇంటి పన్నులు

వరదయ్యపాళెం: పంచాయతీ పరిధిలో ఇకపై ఈ-పేమెంట్ ద్వారానే పంచాయతీ పన్నులు వసూళ్లు చేయాలని, ఆ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ చిరంజీవిల పేర్కొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



రఫీకి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



జగనన్నకు అండగా ఉంటాం

శ్రీకాళహస్తి: ప్రతిఇంటికి సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం 18వ వార్డు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను ఆశీర్వదించి మళ్లీ సీఎంను చేద్దామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నేతలు ముత్యాల పార్థసారథి, పగడాల రాజు, బుల్లెట్ జయశ్యామ్, పంతులు, మున్నా, గొరా జనార్దన్‌రావ్ పవార్, పటాన్ ఫరీద్, శెట్టిపల్లి సురేష్, రవి, మహబూబ్‌బాషా, రాజ, శంకర్, స్వామి, చాంద్‌బాషా, షేక్‌రియాజ్ బాషా, షబ్బీర్, అబ్బు, లక్కమనేని శేఖర్, గిరి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ సీనియర్ నేత

పట్టణంలో 18వ వార్డు పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఇందులో టీడీపీ సీనియర్ మైనార్టీ నాయకుడు రఫీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాళంగి గేట్లకు ఆయుధపూజ



కాళంగి రిజర్వాయర్ గేట్ల వద్ద ఆయుధపూజలో ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీపురం: మండలంలోని కాళంగి రిజర్వాయర్‌గేట్లకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ఆయుధపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే ముందుగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రిజర్వాయర్ గేట్లకు ఆయుధ పూజ నిర్వహిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాళంగి రిజర్వాయర్ చుట్టు పక్కల నాలుగు మండలాల రైతులకు వ్యవసాయమే జీవనాధారమని అన్నారు. రిజర్వాయర్ మరమ్మతుల కోసం రూ.7.50 లక్షలు మంజూరుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాళంగి రిజర్వాయర్‌ని అభివృద్ధిచేసేందుకు రూ.48 కోట్లతో ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం రాగిగుంట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగిన ఆయుధపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు గవర్ల కష్ణయ్య, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధనుంజయరెడ్డి, నేతలు నందకుమార్, లాల్‌బాబు యాదవ్, సుబ్బరామ నాయుడు, రఘురామ్, పరశురామ్ పాల్గొన్నారు.

'ఏపీకి జగనే ఎందుకు కావాలి' విజయవంతం చేయండి

పిచ్చాటూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. గురువారం నుంచి నియోజకవర్గంలో ప్రారంభమయ్యే 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం ద్వారా సచివాలయ శిబిరాలు, ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ రాజు, జేసీఎస్ కన్వీనర్ తొప్ప య్య, నేతలు చంద్రశేఖర్ రెడ్డి, మణి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు నివాళి

వరదయ్యపాళెం: రాచర్లలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత పి. సూరిబాబునాయుడు (63) బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాచర్లలోని సూరిబాబునాయుడు ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు.



దానాతో పాల దిగుబడులు పెంచుకోండి



రైతులకు రుణ పత్రాలను అందజేస్తున్న డాక్టర్ అనూష

ఏర్పేడు: పాడి రైతులు దానాతో పాల దిగుబడులు పెంచుకోవాలని రాస్ కృషివిజ్ఞాన కేంద్రం పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్ అనూష అన్నారు. బుధవారం పాపానాయుడుపేట రాస్ మహిళా భారతి కేంద్రంలో రైతు సంఘాలకు రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం 79 మంది రైతులకు రూ.46.5 లక్షల రుణాలను పంపిణీ చేశారు. రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి, ఎంఐఎస్ మునిపార్థసారథి, రుణ విభాగం మేనేజర్ మునేంద్ర, తిరుపాల్ పాల్గొన్నారు.

ప్రమాదాలు లేకుండా నిర్వహించుకోవాలి



శ్రీకాళహస్తి: ప్రమాదాలకు తావులేకుండా బాణసంచా దుకాణాలను నిర్వహించుకోవాలని ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి అన్నారు. బుధవారం కమిషనర్ రమేష్‌బాబు అధ్యక్షతన పురపాలకసంఘ కార్యాలయంలో బాణసంచా దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ద్వారకనాథరెడ్డి, ఏఎస్ఐ మణి, అగ్నిమాపక సిబ్బంది నగేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

శ్రీకాళహస్తి: తమ సమస్యలు పరిష్కరించాలని రేణిగుంట పంచాయతీ కార్మికులు బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సీపీఐ, ఏఐటీయూసీ నేతలు , జనమాల గురవయ్య, మురళి, కార్తీక్, వెంకటమ్మ, చంద్రకళ, గోవిందమ్మ, శీను, ప్రసాద్ పాల్గొన్నారు.

రగ్బీ పోటీలకు వరదయ్యపాళెం విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వరదయ్యపాళెం: జిల్లా స్థాయిలో జరిగే రగ్బీ పోటీలకు వరదయ్యపాళెం హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీడీ బందిల కుమార్ తెలిపారు. ఆ మేరకు బీఎస్‌కండ్రిగ హైస్కూల్‌లో జరిగిన ఎంపిక పోటీలలో అండర్-17 సీనియర్ బాలురు, బాలికల విభాగంలో వి.యువతేజ, ఎస్. సూర్యతేజ, డి. సుప్రిత, డి. దీపిక, ఆర్. సుమతి ఎంపిక కాగా జూనియర్ కేటగిరీలో అండర్-14 జూనియర్ బాలురు, బాలికల విభాగంలో ఓ. అభిషేక్, సి. ధనుష్‌వర్ధన్, ఏ. బ్లస్సీ ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం రమణయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వేంబాక్కంలో హర్ ఘర్ జల్ ఉత్సవం

నాగలాపురం: మండలంలోని వేంబాక్కం, కొట్టకాడు గ్రామపంచాయతీలలో హర్ ఘర్ జల్ ఉత్సవం కార్యక్రమం మండల రీసోర్స్ కో-ఆర్డినేటర్ ఈ.మురళి ఆధ్వర్యంలో సర్పంచ్ వి.తిన్నరాసు అధ్యక్షతన గ్రామ ఇంజినీరింగ్ సహాయకులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఎంపీడీఓ పీకేఎం బాబు మాట్లాడుతూ గ్రామలోని ప్రతి గృహానికి నీటి కొళాయి ఉండాలని, అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా నీటి కొళాయిలు ఉండాలని లేనిపక్షంలో దరఖాస్తు చేసుకుంటే గృహాలకు నీటి కొళాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



డాక్టర్ గాయత్రి నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ మునిచరిత్ర

పిచ్చాటూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా డాక్టర్ డి.మునిచరిత్ర బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి గాయత్రి ఉన్నత చదువు(పీజీ)కు వెళ్లారు. ఆమె స్థానంలో తొలి పోస్టింగ్‌గా మునిచరిత్రను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక పీ హెచ్‌సీకి చేరుకున్న డాక్టర్ మునిచరిత్ర డాక్టర్ గాయత్రి నుంచి బాధ్యతలు స్వీకరించారు. వైద్యాధికారి హమీద్, సీహెచ్‌ఓ శివయ్య, సీనియర్ అసిస్టెంట్ కరుణాకర్, సూపర్‌వైజర్ శాంతి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

నేడు 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'

పిచ్చాటూరు: మండలంలోని గోవర్ధనగిరిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చలపతిరాజు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్రనాయుడు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, జేసీఎస్ కన్వీనర్, గృహసారథులు, వలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరుకావాలని ఆయన కోరారు.

బసవయ్యపాళెంలో..

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని బసవయ్యపాళెంలో గురువారం మధ్యాహ్నం 3గంటలకు ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల జేసీఎస్ కన్వీనర్ భక్తవత్సలం తెలిపారు. ప్రజాప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వలంటీరుపెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేసీఎస్ కన్వీనర్ కోరారు.

కరపత్రాల పంపిణీ

శ్రీకాళహస్తి: పట్టణంలో బుధవారం చలో హైదరాబాద్ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ నేతలు పంపిణీ చేశారు. ఇందులోభాగంగా పురపాలక కమిషనర్‌ను కలిసి అందజేశారు. కార్యక్రమంలో మాతయ్య, చంద్ర రాజా, రాధాకృష్ణ, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఎస్టీల ఎదుగుదలకు ఆదుకోవాలి

ఏర్పేడు: ఎస్టీల ఎదుగుదలకు దాతలు ఆదుకోవాలని యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపకుడు మునిశేఖర్ అన్నారు. బుధవారం రాజులపాలెం ఎస్టీ కాలనీలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించాలని సూచించారు. ఇప్పటి వరకు ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందలేదన్నారు. ఎస్టీల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చా రు. యువనేస్తం అసోసియేషన్ ప్రతినిధులు అరుణ, లక్ష్మి పాల్గొన్నారు.




జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే, చంద్రగిరి నియోజకవర్గం
పేదల సమస్యలను పరిష్కరిస్తూ... జనహితం కోసం అహర్నిశలు కృషి చేస్తూ...
మహోన్నతమైన వ్యక్తిత్వం... సుగుణ సంపన్నులు... ప్రజాసేవయే పరమార్థంగా.... మంచితనానికి ప్రతీక...
మానవత్వానికి పతాక... మా ఆత్మీయ నేత... జనహృదయ విజేత... మా ఆత్మ బంధువు...
మా పెద్దాయన శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని
ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని మనసారా ప్రార్థిస్తూ...
with best Compliments from
M.M.HOMES AND DEVELOPERS
Air Bypass Road, Tirupati
కె.దినేష్ రెడ్డి
కె.సందీప్ రెడ్డి